క్లుప్తంగా

చూచుకొండలో నేడు 'వై ఏపీ నీడ్స్ జగన్'

మునగపాక : మండలంలోని చూచుకొండలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో ఎం.మన్మథరావు ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ఫ్లెక్సీ ఆవిష్కరణతో పాటు ప్రభుత్వ పథకాల ద్వారా పొందిన లబ్ధిని వివరిస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మన్మథరావు కోరుతున్నారు.

బోడపాలెంలో..

కోటవురట్ల : బోడపాలెంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించనున్నట్టు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని అధికారులు, వలంటీర్లు, గృహసారథులు హాజరు కావాలని సూచించారు.

ఆకట్టుకున్న నేలవేషాలు



ఆకట్టుకున్న నేలవేషాలు

మునగపాక : ఉత్తరాంధ్రలో పేరుగాంచిన మునగపాక శూలాల మహోత్సవంలో ఏర్పాటు చేసిన పలు నేలవేషాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన ప్రదర్శనలు అలరించాయి. ఉత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన రెండంతస్తుల గుమ్మటం అందరినీ ఆకట్టుకుంది.

క్రియ పోటీల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రతిభ



బహుమతులు పొందిన విద్యార్థులతో విద్యా సంస్థల అధినేత నరసింహారావు

పాయకరావుపేట : ఈ నెల 25, 26 తేదీల్లో కాకినాడ జేఎన్టీయూలో క్రియ (రాష్ట్ర స్థాయి బాలల పండగ) అంతర్ పాఠశాలల సాంస్కృతిక పోటీల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థులు 96 మంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుచుకున్నారని విద్యాసంస్థల అధినేత సిహెచ్.వి.కె నరసింహారావు తెలిపారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులను విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్ ప్రకాష్ అభినందించారు.

భోగాపురంలో వై ఏపీ నీడ్స్ జగన్



భోగాపురంలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించిన నేతలు

అచ్యుతాపురం(అనకాపల్లి): మండలంలోని భోగాపురంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం జగన్ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మండల పార్టీ నాయకులు దేశంశెట్టి శంకర్‌రావు, జెడ్పీటీసీ లాలం రాంబాబు,కో–ఆప్షన్ జెడ్పీటీసీ నర్మాల కుమార్, మండల పార్టీ నాయకులు లచ్చన్నాయుడు, భోగాపురం సర్పంచ్ పైడికొండ, జంగులూరు సర్పంచ్ సత్యారావు, చిప్పాడ సర్పంచ్ నాయుడుబాబు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు

మునగపాక : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చెర్లోపాలెం సచివాలయ పరిధిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, వైస్ ఎంపీపీ బోజా లక్ష్మీ శ్రీనివాసరావు,సర్పంచ్‌లు అప్పికొండ సత్యవతి, జాజుల వెంకటరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

యలమంచిలి : యలమంచిలి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరూ సమష్టిగా పనిచేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొద్దు శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు పద్మరాజు ఆదేశాల మేరకు యలమంచిలి నియోజకవర్గంలో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
7331100207, 7997958344



ఈ ఫోటోలో కనిపిస్తున్న అమ్మాయిపేరు వసంత, నక్కపల్లి మండలం నెల్లిపూడి గ్రామం. నక్కపల్లి డిగ్రీకళాశాలలో బీఏ మూడో సంవత్సరం చదువుతోంది. దళిత సామాజికవర్గానికి చెందిన ఈమె తండ్రి చిన్నతనంలోనే చనిపోయాడు. తల్లి కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తోంది. ఈమెకు రెండు కాళ్లు పనిచేయవు. పూర్తిగా వికలాంగురాలు. జగనన్న విద్యాదీవెన పథకం కింద ఏటా ఇచ్చే ఆర్థిక సాయంతో తన స్వగ్రామం నుంచి నక్కపల్లిలో ఉన్న కళాశాలకు ప్రతిరోజు ఆటోలో వస్తుంది. ఆటో ఎక్కేటప్పుడు దిగేటప్పుడు తోటి విద్యార్థులు, కుటుంబ సభ్యులు సాయం చేయాల్సిన పరిస్థితి. జగనన్న తన ఉన్నత విద్యకు ఆర్థిక సాయం చేయకపోతే ఇంటర్‌తోనే చదువు ఆపేయాల్సిన పరిస్థితి వచ్చేదని ఆమె చెబుతోంది.

– వసంత, డిగ్రీ విద్యార్థిని, నెల్లిపూడి, నక్కపల్లి మండలం





నాది నక్కపల్లి మండలం చినరామభద్రపురం గ్రామం. నాకు ఇద్దరు కొడుకులున్నారు. వ్యవసాయ కూలి కుటుంబానికి చెందిన వాడను. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రవేశ పెట్టిన ఫీజు రియంబర్స్‌మెంట్ వల్ల నా పెద్దకొడుకును ఇంజినీరింగ్ చదివించగలిగాను. ఉద్యోగం వచ్చి బెంగళూరులో ఉద్యోగం చేస్తున్నాడు. ఇపుడు జగనన్న ప్రవేశ పెట్టిన అమ్మఒడి పథకం వల్ల నా చిన్నకొడుకును ఇంటర్ వరకు బాగా చదివించగలిగాను. ప్రతి ఏటా రూ.15వేలు అమ్మఒడి ఆర్థిక సాయం అందింది. ఈ ఏడాది భీమవరంలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలో చేర్పించాను. విద్యాదీవెన, వసతి కోసం దరఖాస్తు చేశాను. అమ్మఒడి ఇవ్వడం వల్లే నా కొడుకును చదివించుకోగలిగాను.

– సఖిరెడ్డి వెంకటరావు, విద్యార్థి తండ్రి

చదువు 'కొనాల్సిన' పరిస్థితి నుంచి చదువుకునే పరిస్థితులు కల్పించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్కరూ చదువు మానేయకూడదన్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పం అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన పథకాల ద్వారా నెరవేరుతోంది. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయం తమ పిల్లలకు కొండంత ఆలంబనగా ఉందన్న ఆనందం పేద, మధ్యతరగతి తల్లిదండ్రుల్లో వ్యక్తమవుతోంది. నాలుగేళ్లలో మండలంలో అమ్మ ఒడి సాయం సుమారు రూ.53 కోట్లు, విద్యాదీవెన రూ.11 కోట్లు, విద్యావసతి కింద రూ. 4.16 కోట్లు ప్రభుత్వం అందించింది.



డిగ్రీకళాశాలలో చదువుతూ, విద్యాదీవెన, విద్యావసతి పొందుతున్న విద్యార్థులు



నక్కపల్లిలో ఉన్న డిగ్రీకళాశాల

పేదల చదువులకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి భరోసా

ఏటా అమ్మఒడి, విద్యాదీవెన, విద్యావసతి కింద ఆర్థిక సాయం

అమ్మఒడి లాలన.. జగనన్న దీవెన



కళాశాలకు వెళ్లేందుకు వసంతను ఎత్తుకుని తీసుకు వస్తున్న సోదరుడు

నక్కపల్లి : రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాడు నేడు పథకం ద్వారా పాఠశాల రూపురేఖలు మార్చివేసింది. ఆధునిక సదుపాయాలు కల్పించింది. జగనన్న గోరుముద్ద ద్వారా నాణ్యమైన పోషకరమైన ఆహారాన్ని అందిస్తోంది. ఇక కూలి పనులు చేసుకునేవారు ఆర్థిక స్తోమత లేని కారణంగా తమ పిల్లలను బడి మాన్పించకుండా అమ్మఒడి పథకం ద్వారా ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు పాఠశాలకు, కళాశాలలకు పంపించే పిల్లల తల్లుల ఖాతాల్లో ఏటా రూ.15వేలు జమ చేస్తోంది. ఇక ఇంటర్‌తో చదువు ఆపకుండా ఉన్నత విద్య చదుకునే వారికోసం జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా ఏటా రూ.8750 చొప్పున ఏడాదికి మూడు విడతల్లో రూ.26250(రియంబర్స్‌మెంట్ ఆఫ్ ట్యూషన్ ఫీజు కళాశాల ఫీజులు బట్టి)చెల్లిస్తోంది. వసతిగృహాల్లో ఉంటూ చదువుకునే వారికోసం జగనన్న విద్యావసతి (రియంబర్స్‌మెంట్ ఆఫ్ మెయింటెనెన్స్ ఫీజు) పథకం ద్వారా ఏడాదికి రూ.20వేలు రెండు విడతల్లో చెల్లిస్తోంది. జగనన్న ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ మూడు పథకాల వల్ల ఏటా వేలాది మంది విద్యార్థులు ఉన్నత చదువులు ఎటువంటి ఆర్థిక ఇబ్బంది లేకుండా పూర్తి చేస్తున్నారు. నాలుగేళ్లలో విద్యావసతి కింద రూ. 4.16 కోట్లు ప్రభుత్వం అందించింది.

మండలంలో పాఠశాలలు	73
ప్రభుత్వ కళాశాలలు (గురుకులం, కేజీబీవీ కలిపి)	3
డిగ్రీ కళాశాల	1
ఏడాదికి ఆర్థిక సాయం	రూ.2,75,03,918
అమ్మ ఒడి లబ్ధిదారులు	8756
ఆర్థిక సాయం ఏడాదికి	రూ.12,11,70,600
జగనన్న విద్యాదీవెన లబ్ధిదారులు	2100
జగనన్న విద్యా వసతి లబ్ధిదారులు	1067
అందుతున్న ఆర్థిక సాయం ఏడాదికి	రూ.1,04,00,752

మాలాంటి పేదలకు వరం

మాది నక్కపల్లి మండలం వెదుళ్లపాలెం.నాకు జగనన్న ఇచ్చిన అమ్మ ఒడి వల్ల ఇంటర్ వరకు నక్కపల్లి కళాశాలలో చదువుకున్నాను. తర్వాత జగనన్న విద్యా దీవెన ఇవ్వడం వల్ల జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నక్కపల్లిలో ఏర్పాటు చేసిన డిగ్రీ కళాశాలలో బీఎస్సీ కంప్యూటర్స్ చదువుకుంటున్నాను. మాది పేద కుటుంబం. ఉన్నత చదువులు చదివించే స్తోమత లేని మా లాంటి వారి కుటుంబాలకు జగనన్న ఉన్నతవిద్యకు ఆర్థిక సాయం అందించడం ఎంతో ఆనందంగా ఉంది.

– ఎం.వీరవేణి, డిగ్రీ సెకెండ్ ఇయర్ విద్యార్థిని

డిగ్రీలో చేరగలిగా...



మాది ఎస్.రాయవరం మండలం లక్ష్మీపతిరాజుపేట. నిరుపేద కుటుంబానికి చెందిన నేను జగనన్న ఇచ్చిన అమ్మవడి ఆర్థిక సాయం ద్వారా ఇంటర్ పూర్తి చేశాను. తర్వాత డిగ్రీలో చేరడం జరిగింది. మాకు జగనన్న విద్యాదీవెన ఏడువేలు, జగనన్న విద్యావసతి పదివేలు ప్రతిఏటా ఆర్థిక సాయం అందిస్తున్నారు.చదువుకునేందుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సాయం చేయడం ఎంతో ఆనందంగా ఉంది. మాలాంటి పేద విద్యార్థులు ఎంతో మంది జగనన్న దయ వల్ల ఉన్నత విద్య పూర్తి చేయగలుతుఉన్నాం. మాకోసం జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నక్కపల్లిలో డిగ్రీకళాశాల కూడా ఏర్పాటు చేశారు.

– మాధవ రమణ, లక్ష్మీపతిరాజుపేట

జగనన్న సాయం ఆదుకుంది...



మాది చినరామభద్రపురం, జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమ్మవడి పథకం ద్వారా వచ్చే రూ.15వేలు ఆర్థిక సాయంతో ఇంటర్ వరకు చదివించాను. తర్వాత జగనన్న విద్యాదీవెన ద్వారా ఏడాదికి రూ.8750ల చొప్పున మూడేళ్లకు రూ.26250, నా ఖాతాలో జమ చేశారు. అలాగే విద్యావసతి కింద ఏడాదికి రూ.20వేలు రెండు విడతల్లో చెల్లించారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇలా సాయం చేయలేదు.

– ఉగ్గిన లక్ష్మి, విద్యార్థి తల్లి

ఉన్నత విద్యకు సోపానం



నక్కపల్లి డిగ్రీ కళాశాలలో 164 మంది విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన, జగనన్న విద్యావసతి పథకాల కింద ఆర్థిక సాయం అందుతోంది. ఈ సాయంతో విద్యార్థులంతా కళాశాలలో చేరి ఉన్నత చదువులు చదువుకుంటున్నారు. పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించడం గొప్పవిషయం. ఆర్థిక ఇబ్బందుల వల్ల మధ్యలో కళాశాల మానేసే రోజులు పోయాయి. అందరూ ఉన్నత చదువులు చదవగలుగుతున్నారు.

– డాక్టర్ఎం శివయ్య, ప్రిన్సిపాల్, డిగ్రీ కళాశాల

ఇంటింటా కేసీసీ రుణాల మంజూరు

డీసీసీబీ డీజీఎం అశోక్ కుమార్



అరట్లకోట గ్రామస్తులతో సమావేశంలో మాట్లాడుతున్న డీజీఎం అశోక్ కుమార్

పాయకరావుపేట : ప్రతి ఇంటింటా కిసాన్ క్రెడిట్ కార్డు రుణాలు అందించడం జరుగుతుందని డీసీసీబీ డీజీఎం ఎం.అశోక్ కుమార్ అన్నారు. అరట్లకోట గ్రామంలో గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడా రు. రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా పంట రుణాలు తక్కువ వడ్డీకే అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రధానమంత్రి జీవనజ్యోతి, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవిత బీమా అతితక్కువ వాయిదాలకీ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పీఏసీఎస్‌ల ద్వారా రైతులకు కల్పిస్తున్న స్వల్ప, దీర్ఘకాలిక పంట రుణాలు తక్కువ వడ్డీకే అందించడం జరుగుతుందన్నారు. పీఏసీఎస్‌ల్లో బంగారు ఆభరణాలపై, భూమి తనఖాలపై రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ట్రాక్టర్లు, పాడి గెదేలు, పవర్ టిల్లర్లు అన్ని రకాల వ్యవసాయ పెట్టుబడులకు , పరికరాల కు కూడా రుణాలు అందించడం జరుగుతుందన్నా రు. ఈ సమావేశంలో డీసీసీబీ బీఎం లీలాశివజ్యోతి, అసిస్టెంట్ మేనేజర్ సునీత, పాయకరావుపేట పీఏసీఎస్ ఛైర్మన్ దేవవరపు రాజేష్ ఖన్నా, డీసీసీబీ, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్ పనులు పరిశీలించిన డీజీఎం

పాయకరావుపేట పీఏసీఎస్‌కు హెచ్‌పీసీఎల్ నిర్మిస్తున్న పెట్రోల్ బంకును డీసీసీబీ, డీజీఎం ఎం.అశోక్ కుమార్ మంగళవారం పరిశీలించారు. మంగవరం గ్రామం వద్ద క్లాస్ – ఎ పెట్రోల్ బంకు నిర్మాణం జరుగుతుంది. బంకు నిర్మాణ పనులను పరిశీలించిన డీజీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మత్స్యకారులకు అండగా ప్రభుత్వం



బంగారయ్యపేటలో ఫ్లెక్సీ ఆవిష్కరిస్తున్న కాసులమ్మ, నర్సింహమూర్తి

నక్కపల్లి : మత్స్యకారులకు జగనన్న ప్రభుత్వం కల్పించిన భరోసా, అండదండలు మరే ప్రభుత్వంలోను అందలేదని జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి అన్నారు. మంగళవారం బంగారయ్యపేట గ్రామంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగపుత్రుల బెంగ తీర్చి వారికి వేట నిషేధ సమయంలో సకాలంలో నష్ట పరిహారం అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ప్రమాదవశాత్తు వేటకు వెళ్లి ఎవరైనా మత్స్యకారుడు మరణిస్తే ప్రమాద బీమా కింద రూ.10 లక్షలు ఆర్థిక సాయం చేస్తున్నారన్నారు. డీజిల్‌పై సబ్సిడీ ఇస్తున్నారన్నారు. ఇటీవల విశాఖ హార్బర్‌లో 40 బోట్లు ప్రమాదవశాత్తు దగ్ధమైతే 24 గంటలు గడవక ముందే బాధితులందరికీ 80 శాతం నష్ట పరిహారం చెల్లించిన ఘనత జగనన్న దేనన్నారు. సంక్షేమ వివరాలతో ఫ్లెక్సీని ఆవిష్కరించారు. సర్పంచ్ రమణ, ఎంపీటీసీ చంద్రరావు, గోవిందు,ఈవోఆర్‌డీ సత్యనారాయణపాల్గొన్నారు.

కోటవురట్ల : ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందిస్తున్నందుకే మళ్లీ ఏపీకి జగనే కావాలని మాజీ ఎమ్మెల్సీ డి.వి. సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి సీతారామరాజు అన్నారు. బి.కె.పల్లిలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే... కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సంక్షేమ ఫ్లెక్సీఆవిష్కరించారు. ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఎంపీటీసీ వెంకటరమణ, సర్పంచ్ పైల శివరామ్ పాల్గొన్నారు.

18 ఏళ్లు నిండినవారు ఓటర్లుగా నమోదు చేసుకోండి



విద్యార్థులతో కలిసి ర్యాలీ చేస్తున్న తహసీల్దార్ రాణీ అమ్మాజీ, రెవెన్యూ అధికారులు

యలమంచిలి(అనకాపల్లి రూరల్): పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సీప్ నోడల్ అధికారి, ప్రత్యేక ఉప కలెక్టరు డాక్టర్ ఎ. మహేష్, తహసీల్దార్ రాణీ అమ్మాజీ సూచించారు. మంగళవారం పట్టణంలోని డిగ్రీ కళాశాలల్లో ఓటరు నమోదుపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆన్‌లైన్,ఆఫ్‌లైన్ విధానాల్లో ఓటు హక్కు నమోదుకు దరఖాస్తు చేసుకునేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందన్నారు. డిసెంబరు 2,3 తేదీల్లో ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక నమోదు కార్యక్రమం ఉంటుందని సూచించారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

మునగపాక : అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ వినయ్‌కుమార్ కోరారు. మునగపాకలో మంగళవారం ఉద్యోగులు, విద్యార్థులతో కలిసి ఓటుహక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ, మానవహారం నిర్వహించారు.

పూలే ఆశయ సాధనకు పాటుపడాలి



పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు ప్రసాద్

మునగపాక : అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మా జ్యోతీరావు పూలే అందించిన సేవలు మరువలేనివని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. మునగపాకలోని బొడ్డేడ క్యాంపు కార్యాలయంలో మంగళవారం జ్యోతీరావు పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. పూలే చిత్రపటానికి ప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. విద్యాభివృద్ధి కోసం పూలే తపించేవారన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు, మునగపాక సర్పంచ్ దిమ్మల అప్పారావు, చూచుకొండ పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి పెంటకోట హరేరామ, కశింకోట వైస్ ఎంపీపీ పెంటకోట శ్రీనివాసరావు, ఎంపీటీసీ మద్దాల వీరునాయుడు పాల్గొన్నారు. మునగపాక సచివాలయంలో పూలే చిత్రపటానికి సర్పంచ్ అప్పారావు, సచివాలయ ఉద్యోగులు నివాళులర్పించారు.

పూలే సేవలు శ్లాఘనీయం

అచ్యుతాపురం(అనకాపల్లి): అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన జ్యోతిరావు పూలే చేసిన సేవలు శ్లాఘనీయమని యలమంచిలి ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు) అన్నారు. పూలే వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం అచ్యుతాపురం ప్రభుత్వ కార్యాలయాల వద్ద గల జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు పూలే చేసిన కృషి ఎనలేనిదిగా అభివర్ణించారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, మండల పార్టీ నాయకులు శంకర్‌రావు, మండల జేసీఎస్ కన్వీనర్ విజయ్,వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి పిన్నమరాజు వాసు పాల్గొన్నారు.

అణగారిన సమాజం అభ్యున్నతికి ఎనలేని సేవలు

యలమంచిలి : పేద బడుగు, బలహీన వర్గాల ఉన్నతికి జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని ఎంపీపీ బోదెపు గోవింద్ అన్నారు. మంగళవారం ఉదయం యలమంచిలి మండల పరిషత్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఎంపీడీవో అప్పలనాయుడు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే గొప్ప సంఘ సంస్కర్త అని, సమ సమాజ స్థాపనకు ఎంతో కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరరావు, అర్రెపు గుప్తా, యలమంచిలి పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు యర్రయ్యదొర, ఎంపీడీవో అప్పలనాయుడు, దేవీ ప్రసాద్, మండల వైఎస్సార్‌సీపీ రూరల్ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.



అచ్యుతాపురంలో పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే కన్నబాబు రాజు

ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చింది జగనన్నే



సంక్షేమ డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, చిక్కాల రామారావు

పాయకరావుపేట : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్నింటిని అమలు చేసిన ఘనత సీఎం వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. సచివాలయం – 1 లో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ.33 కోట్ల 50 లక్షలు వివరాలతో డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు, జెడ్పీటీసీ సూరిబాబు, సర్పంచ్ గారా ఉషశ్రీ ప్రసాద్, ఉపసర్పంచ్ భవానీ శ్రీనివాస్, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు సాయిబాబా, ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ ధనిశెట్టి మాధవి తిరుమల్లేశ్వరరావు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు రామకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ దేవవరపు రాజేష్‌ఖన్నా, పార్టీ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నానాజీ, పట్టణ యూత్ అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం : గ్రామాల్లో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సొంతం అని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. గెడ్డపాలెం గ్రామంలో సచివాలయంలో ఏర్పాటు చేసి ఏపీకి జగనే ఎందుకు కావాలంటే... కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలో అందించిన సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. వచ్చే రోజుల్లో మరోమారు సీఎం జగన్‌ను గెలిపించుకుంటే మరిన్ని సంక్షేమ పథకాలు అందివ్వడమే కాకుండా రాష్ట్ర అభివృద్ధి జోరందుకుంటుందని అన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పోలిశెట్టి పెదఈశ్వరరావు, అద్దేపల్లి నూకునాయుడు, దుబాసి సాయి వెంకటరమణ, దోసపాత్రుని సందీప్, కర్రి వెంకటరమణ, ఎంపీడీవో రామచంద్రమూర్తి, ఈవోపీఆర్డీ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి రమేష్‌బాబు పాల్గొన్నారు.

మళ్లీ సీఎం జగన్ ప్రభుత్వమే రావాలి



గోకివాడలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

రాంబిల్లి : జగనన్నతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యపడుతుందని ఎమ్మెల్యే రమణమూర్తిరాజు అన్నారు. గోకివాడలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కోట్లాది రూపాయలతో సంక్షేమం, అభివృద్ధి చేసిన జగనన్నకు అండగా నిలవాలన్నారు. సంక్షేమ డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. సుకుమారవర్మ, జెడ్పీటీసీ నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కిషోర్, సచివాలయ కన్వీనర్ రామకృష్ణ, సర్పంచ్ శారద పాల్గొన్నారు.

యలమంచిలి : ప్రజా పక్షపాతి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అని పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బొద్దపు యర్రయ్యదొర అన్నారు. తెరువుపల్లిలో సచివాలయం వద్ద సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును మున్సిపల్ కమిషనర్ కె.కొండలరావుతో కలసి ఆవిష్కరించారు. కౌన్సిలర్ తుంపాల శ్రీను,కొక్కిరాపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు మళ్ల కొండబాబు పాల్గొన్నారు. పేట బయ్యవరంలో ఎంపీపీ గోవింద్, జెడ్పీటీసీ సంధ్యారాణి ఆధ్వర్యంలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ రూరల్ అధ్యక్షుడు త్రినాథ్, ఎంపీటీసీశేఖర్, నాయకులు రాము, మర్రిరాజు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పాయకరావుపేట డివిజన్:
9951602901
Office mail : sakshiadvtvsp@gmail.com